# పరివర్తన

"రా చంద్రా, రా వారమైంది కనపడలేదే "

"ఊరికి పోయినా  సుబ్బాడ్డన్నా "

"మనోల్లంత బాగున్నారా, మీయన్న ఎట్లావున్నాడు?"

"మీరిద్దరూ స్కూల్ లో చేసిన అల్లరి అంతా మనమళ్ళకు, మనమరాళ్ళకు చెప్పి మురిసిపోతున్నాడు"

"సరే గాని మీ పత్రిక చానా వలపక్షంగావుందే"

"మా విలేకరుల ఆటలు సాగవన్నా  పయినోల్లు చెప్పిందే వస్తుంది, నీవ్యాపారమేట్లుండాదన్న "

"లారీల కార్ల సామన్లు నీకు తెలియనిదేముంది పాడుగావుగాని,  చిన్న అంగళ్ళ వాళ్ళు సామాన్లు తీసుకునిపోయి డబ్బులు సరిగా ఇవ్వడంలే,  ఓబన్నా !  కాఫీ చెప్పి రాబ్బి"

"ఈని కెంత చెప్పినా అదే ఓబన్నకు సాయంత్రం  కలెక్షనులు ఇంటికి తీసుకోని పోయి పొద్దున తెస్తాడు. వద్దురా రాత్రి మా ఇంట్లో ఇచ్చిపో అంటే వినడు.  రాఘవ మాత్రం ఇచ్చిపోతాడు, ఒరే రాఘువా  నువన్న చెప్పరా వానికి"

"చెబుతా లెయ్యా"

"అన్నా   కాఫీ  బాగుంది ,  రేపు సాయంత్రం  ఒక అబ్బాయిని పిలుచుకొని వస్తాను, బాగా చదువుకొని పరిశోధన చేస్తున్నాడు. అవసరమైతే సాయం చెయ్యాలన్నా "

"చంద్రా  నువ్వు  చెప్పిన  వాళ్ళందరికి, నా శక్తి కాడికి చేసినానా  లేదా "

"వస్తానా "

---

"అన్నా   ఈ అబ్బాయి పేరు వెంకటేశ్వర్లు.  మన జిల్లా శాసనాల గురించి పరిశోధన చేస్తున్నాడు"

"కూర్చో చంద్రా, కుర్చోబ్బి ఏ ఊరు మనది "

"కొప్పోలి హరిజనవాడ సార్ "

"ఇంతకు నువ్వు చేసేదేంది"

"మన  జిల్లాలోని   శాసనాలు సేకరించి  వాటి గురించి  వివరించడం  "

"మన కేమి లాభం  "

"మనమెంత గొప్పవాళ్ళమో మనం తెలుసు కుంటాం"

"ఎట్లా "

"సార్ మొదటి తెలుగు  శాసనం మన కలమల్ల లోదే,  అంటే తెలుగులో మొదట రాసింది మన జిల్లా వాళ్లేగా"

"అద్ది  అట్లాంటివి చెప్పాలి. ఈ సినిమా వాళ్ళకు మనమంటే బాంబులు, కక్షలు కనపడతండాయి, ఇవి కనపడవా, ఇలాటి వన్ని బయటకు తీయండి. మన కత ఏందో అందరికి తెలియాల "

"వెంకటేశ్వర్లు కు ఒక వేయి రూపాయలీన్నా, ఢిల్లీలో సెమినార్ వుంది పోయి వస్తాడు"

"ఇంకేమి వెంకట్ హాయిగా పోయిరా, సుబ్బాడ్డన్నా  వస్తాన్నా "

"థాంక్స్ సర్ పోయి వస్తాం "

---

"రాఘువా, సాయంత్రం అయితాంది ఓబన్న రాలే. నిన్న కలెక్షన్ లెక్క పంపలే. నీకు ఎమన్నా తెలుసా "

"తెలిదయ్యా"

"రేపొద్దున వాళ్ళింటికి పోదాం, సరేనా "

---

"రాఘువా  ఓబన్నను బయటకు రమ్మను "

"ఏం  ఓబన్నా  కలెక్షన్లలు  ఇంటికి వద్దని ఎన్ని సార్లు చెప్పినా వినవా పో డబ్బులు తేపో, ఎన్తతుంది"

"32 వేలయ్యా, రాత్రి ఇంట్లో పెట్టింటే మా బావ ఎత్తుకు పోయినాడయ్యా "

"ముండాకొడకా, చిలక్కి చెప్పినట్లు చెపితే ఇనకుండా తంతాచూడు, నువ్వదులు రాఘువా, ఇంకా నాలుగు పడితేగాని ఈనికి తెలివి రాదు "

"అయ్యా పోదాం పాయ్యా  వాన్ని తిడితివి, కొడితివి  డబ్బులు వచ్చినాయా, రెండు రోజులు చూసి పోలీస్ రిపోర్ట్ ఇద్దాం  పద "

"సరేలే రాఘువా  ఆ పనే చేద్దాం పా "

---

"రా చంద్రా రా, చూడు వీల్లంతా ఓబన్న వాళ్లవాళ్లంట, కలెక్షన్ లెక్క 32 వేలు అయిపు లేదుగాని నేను తిట్టానని, కొట్టానని కేసు పెడతారంట"

"సుబ్బాడ్డన్నా  నేను మాట్లాడుతాలే,  ఏం   నరసింహా బాగుండవా మీ వాల్లందరిని రమ్మను, అట్లా పక్కకు పోయి మాట్లడుదాం, అంగడి ముందరెందుకు"

"రేయ్  రండిరా, చంద్రన్న  నా గురువులే,  నిముషం లో తెన్చుతాడు రండి"

"అందరూ మాట్లాడద్దు. నువ్వు చెప్పు నరసింహా ఓబన్నది తప్పు కదూ "

"అయితే మాత్రం  కొడతాడా తిడతాడా  మేముండాం కదా, చెప్పొచ్చుకదా"

"సుబ్బాడ్డన్న తన  ఇంట్లో పిల్లోని మాదిరి వుండే ఓబన్నను, ఒక మాట అంటే ఒక ఏటు వేస్తే ఇంత యాగి చెయ్యాలా, యాడ  ఇంతకు ఓబన్న యాడ"

"వాడు రాలే మల్లా కొడతారని, అయినా  వాళ్ల బావ డబ్బులు ఎత్తక పోయినదానికి ఓబన్న ఏం చేస్తాడు?"

"కలెక్షను  ఇంటికి తీసుకు పోవద్దని ఓబన్నకు సుబ్బాడ్డన్న చెప్పినాడు కదా, సుబ్బాడ్డన్న మాట వినింటే బాగుండే, మరి ఇప్పుడు చూడు "

"అయితే మాత్రం ఇంటికొచ్చి తిడితే, కొడితే పడివుంటామా, కేసు పెట్టి అంతకంత తడాఖా చూపిస్తాం "

"ఏడు  ఎనిమిది ఏండ్ల నుండి ఓబన్నను సుబ్బాడ్డన్న ఇంట్లో మనిసి మాదిరి చుసుకుంటాంటే మీ రిట్ల చేస్తామనడం  మర్యాదేనా చెప్పండి "

"అయితే పరిహారంగా ఆ డబ్బులు వదులు కోమను "

"సుబ్బాడ్డన్న తో నేను మాట్లాడి ఒప్పిస్తా, ఏం  నరసింహా ఇంక కేసులొద్దు, పంచాయితీలు వద్దు  మీ రెల్లి పొండి"

---

"ఎం చంద్రా  ఏమంటారు?"

"కేసు పెడతామన్నారు. సర్ది చెప్పినా, ఇంకేమి ఇబ్బంది లేదులే"

"ఏం  జేసినావింతకు"

"వాళ్ళు కేసు పెట్టరు. నువు ఆ డబ్బులు అడగవద్దు "

"ఇదన్యాయం కదూ "

"సుబ్బొడ్డన్నా  ఓబన్నను, ఓబన్నను  బల కొడుతూ వచ్చిన వాళ్ళను కాదు చూడాల్సింది,  వెంకటేశ్వర్లు  ను చూసావు కదా వాల్లే భవిషత్తు, నువ్వన్నా  సుబ్బొడ్డన్నకు చెప్పు రాఘువా "

"చంద్రా  సారు   చెప్పింది బాగుందయ్యా,  నా కొడుకు M.A. చదువు చూడు "

"అంతేనేమో రాఘువా  "

XXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXXAA

--యమ్మనూరు ప్రభాకర రెడ్డి 8985545605

HIG 222 ROAD NO 5 STM SINGAPORE TOWNSHIP PUTLAM PALLI KADAPA 516002